



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం







సంపుటి : 3 | సంచిక : 246 | మార్చ్ 25 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# జిజెసి కాలేజీలో జీతాల గోల్‌మాల్...

# మంథని లెక్చరర్ల ఆవేదన!?



- బిల్లుల్లో లక్షలు... చేతికి చిల్లర!
- పుస్తకాలు బోధించే గురువులకు జీతాల బోధే లేదు!?
- జీతాల మాయంపై... గెస్ట్ లెక్చరర్ల గోడు!?

## లోక్ సభ, అసెంబ్లీ స్థానాలు 50% పెంపు?


**మన దునియా,హైదరాబాద్:మార్చి 24**

దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ స్థానాలను 50% శాతం పెంచాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశ పెట్టడానికి సిద్ధమైనట్లు తెలిసింది. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలు 816కి పెరగనున్నాయి. ఇదే విధంగా దేశవ్యాప్తంగా అసెంబ్లీ స్థానాలు కూడా 4,123 నుంచి 6,185కు పెరుగుతాయి. ఈ ప్రతిపాదనలో భాగంగా తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో




## విద్యుత్ భారం పడకుండా అప్పులు తీర్చాలి: సీఎం చంద్రబాబు

ప్రజలపై ఎలాంటి అదనపు భారం మోపకుండా విద్యుత్ సంస్థల (డిస్కంల) రుణాలను తీర్చేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు



## నో స్టాక్... హైదరాబాదులో మూతపడుతున్న పెట్రోల్ బంకులు!

హైదరాబాద్ నగరంలో మంగళవారం నాడు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేక పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టి మూసివేయడంతో, తెరిచి ఉన్న కొన్ని బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు కనిపించాయి. రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో



## బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు: కేటీఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గులేకుండా తమ ఖాతాలో వేసుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక దానికి పాతరేశారని మండిపడ్డారు. తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను నయవంచన చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందన్న డిమాండ్లతో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ విద్యార్థి నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని కేటీఆర్



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# లోక్ సభ, అసెంబ్లీ స్థానాలు 50% పెంపు?

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు గణనీయంగా పెరగనున్నాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాలు 26కు.. అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి పెరగనున్నాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి.. అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 263కు చేరే అవకాశం ఉంటుంది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సోమవారం సాయంత్రం ఎన్డీయే సమా వేశంలో కేంద్ర ప్రభుత్వం వామపక్ష పార్టీలకు వెల్లడించినట్లు తెలుస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్‌ల నేతృత్వంలో భేటీ జరిగింది. కాంగ్రెసేతర విపక్షాలతోనూ విడిగా భేటీ జరిగింది. కాంగ్రెస్ పార్టీతోనూ అమిత్ షా మాట్లాడే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనను అమలు చేయడానికి అవసరమైన బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయని సమాచారం. అన్ని రాజకీ య పార్టీల మద్దతుతో ఈ బిల్లును ఆమోదింపజే యాలని కేంద్రం భావిస్తోంది. 2029 సాధారణ ఎన్నికల నుంచే ఈ కొత్త వ్యవస్థ అమలులోకి వచ్చే అవకాశం ఉంది. జనాభా ఆధారంగా ప్రతినిధిత్వాన్ని పెంచడం, ప్రజల సమస్య లను మరింత సమర్థవం తంగా ప్రతిబింబించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు చెబుతున్నారు.

# నో స్టాక్... హైదరాబాదులో మూతపడుతున్న పెట్రోల్ బంకులు!

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి భిన్నంగా ఉంది. నగరంలోని ఉప్పల్, మల్లాపూర్, ఘట్‌కేసర్, అత్తాపూర్, కాటేదాన్, చంద్రాయణగుట్ట వంటి ప్రాంతాల్లో చాలా పెట్రోల్ పంపులు మూతపడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కొన్నిచోట్ల తెరిచి ఉన్న బంకుల వద్ద కార్లు, ఆటోలు, బైక్‌లతో భారీ రద్దీ నెలకొంది. నాంపల్లిలో సీఎన్‌జీ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఆటోలు గంటల తరబడి బారులు తీరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ పరిణామాలపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ స్పష్టత ఇచ్చింది. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ లేదా వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని ప్రకటన చేసింది. కొన్ని తప్పుడు వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై, తమ వాహనాలకు ట్యాంకులు నింపుకోవడానికి ఒక్కసారిగా బంకులపై పడటంతో ఈ కృత్రిమ కొరత ఏర్పడిందని వివరించింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ముందస్తు చెల్లింపుల విధానంలో చేసిన మార్పుల వల్ల కొందరు డీలర్లకు తాత్కాలికంగా ఇబ్బందులు ఎదురైన మాట వాస్తవమేనని, కానీ సరఫరాపై దీని ప్రభావం లేదని పేర్కొంది. ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేసినా, బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రజలు వదంతులను నమ్మవద్దని, ఆందోళన చెందవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా విజ్ఞప్తి చేశారు. నగరంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ఏదైనా సమాచారం కోసం 1967 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# విజయవాడలో ఉగ్ర కలకలం... ముగ్గురు యువకుల అరెస్ట్

ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు విజయవాడలో ముగ్గురు యువకులను అరెస్ట్ చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) సెల్ అధికారులు మంగళవారం ఈ ఆపరేషన్ నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలపై మహమ్మద్ రహమతుల్లా షరీఫ్ (23), ఎండీ డానిష్ (27), మీర్జా సోహైల్ బేగ్ (23)లను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడలోని వించిపేటలో నిందితుల నివాసాల సమీపంలో వారిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరి నివాసాల్లో సోదాలు నిర్వహించి ఎలక్ట్రానిక్ పరికరాలు, పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు ఐసిస్, ఏక్యూఐఎస్ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. 'అల్ మాలిక్ ఇస్లామిక్ యూత్' అనే బృందాన్ని ఏర్పాటు చేసి, యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. భారత జాతీయ జెండా స్థానంలో ఐసిస్ జెండాను ఉంచాలంటూ వీరు ప్రచారం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా ఉంచిన సీఐ సెల్, పాకిస్థాన్ నుంచి నిందితులకు నిధులు అందుతున్నట్లు పక్కా సమాచారంతో ఈ అరెస్టులు చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 10 మంది యువకులతో వీరు నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అరెస్ట్ చేసిన ముగ్గురిని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా, వారికి ఏప్రిల్ 6 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం వారిని విజయవాడ సెంట్రల్ జైలుకు తరలించారు. నిందితులపై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ), ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను సిగ్గులేకుండా వారి ఖాతాలో వేసుకుంటున్నారు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. బడ్జెట్ సమావేశాల సమయంలోనైనా నిధులు విడుదల చేయాల్సిందిపోయి, ప్రశ్నించిన గొంతుకలపై ఉక్కుపాదం మోపడం రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణాన్ని తలపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల అమలు కోసం విద్యార్థులు అసెంబ్లీని ముట్టడించాల్సిన దుస్థితిని కల్పించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని హితవు పలికారు. విద్యాశాఖ మంత్రిగా కూడా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పేద విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో 127 మంది విద్యార్థులు మరణించినా ముఖ్యమంత్రిలో కనీస చలనం లేదని, ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బకాయిపడ్డ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను మూడేళ్లు కావస్తున్న నేపథ్యంలోనైనా నిలబెట్టుకోవాలని సూచించారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్‌వి నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యుత్ భారం పడకుండా అప్పులు తీర్చాలి: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

రూ.4కు తగ్గించే లక్ష్యంతో పనిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఇంధన శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యుత్ కొనుగోళ్ల ఖర్చు తగ్గింపుపై రూపొందించిన ప్రణాళికను ముఖ్యమంత్రికి వివరించారు. వివిధ సంస్కరణల ద్వారా 2028-29 నాటికి యూనిట్‌పై రూ.1.32 భారాన్ని తగ్గించి, కొనుగోలు ధరను రూ.4.10కి తీసుకురాగలమని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, ధరను రూ.4కు తగ్గించేలా చూడాలని సూచించారు. సమర్థ నిర్వహణ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.339 కోట్లు ఆదా చేశామని అధికారులు తెలపగా, పొదుపు చర్యలను మరింత ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు.

ఇంధన రంగం గేమ్ ఛేంజర్

"ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా ఎనర్జీ ఆడిటింగ్ వంటి సంస్కరణలు తెచ్చాం. ఇప్పుడు ప్రపంచం గ్రీన్ ఎనర్జీ వైపు చూస్తోంది. ఇంధన రంగం భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుంది. తక్కువ ఖర్చు, పర్యావరణ హిత విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం కాబట్టే గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొచ్చాయి," అని చంద్రబాబు అన్నారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలకు, రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు. సోలార్ విద్యుత్‌లో దేశంలోనే ఏపీని అగ్రస్థానంలో నిలపాలని లక్ష్యంగా నిర్దేశించారు.

ఎనర్జీ యూనివర్సిటీ, ఇంక్యుబేషన్ ఫండ్

రాష్ట్రంలో ఇంధన రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఒక 'ఎనర్జీ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లకు ఆర్థిక చేయూతనిచ్చేలా 'ఇంక్యుబేషన్ ఫండ్' ఏర్పాటు చేయాలని సూచించారు. "మన విద్యుత్ సంస్థలు ఇతర రాష్ట్రాలకు కన్సల్టెన్సీ సేవలు అందించే స్థాయికి ఎదగాలి. ఇప్పటికే ట్రూ అప్ భారాన్ని ప్రజలపై వేయలేదు, పైగా 13 పైసల మేర ట్రూడౌన్ చేశాం. కొనుగోలు భారాన్ని కూడా తగ్గిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిజెసి కాలేజీలో జీతాల గోల్‌మాల్... మంథని లెక్చరర్ల ఆవేదన!?

**మన దునియా పెద్దపెల్లి జిల్లా మంథని:మార్చి 24**

కాలేజీలో బోధన చేస్తున్న లెక్చరర్లు జీతాల కోసం ఎదురు చూస్తూ రోజులు గడపాల్సిన పరిస్థితి నెలకొనడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంట్రాక్ట్ ఉద్యోగులు, గెస్ట్ లెక్చరర్లు జీతాలు ఇవ్వాలని అడిగితే ప్రిన్సిపాల్ కన్నెర్ర చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "ఐటీ డబ్బులు చెల్లిస్తేనే జీతాలు అకౌంట్లో పడతాయి" అనే షరతు పెట్టడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థలో ఇలాంటి డిమాండ్లు ఎలా వస్తున్నాయనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

బిల్లుల్లో వేరే... చేతికి వేరే..!

గెస్ట్ లెక్చరర్ల జీతాల వ్యవహారం కాలేజీలో తీవ్ర వివాదానికి దారి తీసింది. అధికారిక రికార్డుల్లో ఒకటి, వాస్తవ చెల్లింపుల్లో మరొకటి కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. 2025 మార్చి నెల బిల్లుల్లో ఒక్కో గెస్ట్ లెక్చరర్‌కు ?28,000 జీతం చూపించగా, చేతికి మాత్రం ?6,000 నుంచి ?8,000 మాత్రమే అందినట్లు బాధితులు వెల్లడిస్తున్నారు. ఈ భారీ వ్యత్యాసం లెక్చరర్లలో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఒక్కో వ్యక్తికి సుమారు ?18,000 వరకు కోత పడటం చిన్న విషయం కాదని, ఇది వ్యవస్థలో లోపమా? లేక ఉద్దేశపూర్వక అక్రమమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జీతాల్లో ఇంత పెద్ద తేడా ఎందుకు వస్తోందన్న దానిపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. బాధితులు పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సరైన సమాధానం రాకపోవడం గమనార్హం. దీంతో, బిల్లులు చెల్లింపుల మధ్య వ్యత్యాసంపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి.

ప్రశ్నిస్తే సమాధానం ఒక్కటే... "ఇదే విధానం"

జీతాల్లో కోతలపై లెక్చరర్లు పలుమార్లు ప్రశ్నించినప్పటికీ, ప్రిన్సిపాల్ నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడం వివాదానికి దారి తీసింది. "ఇదే విధానం... ఇలాగే ఉంటుంది" అనే ఒకే మాటతో విషయాన్ని ముగించేందుకు ప్రయత్నించడం బాధితుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. సమస్యపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉన్న అధికారులే నిర్లక్ష్యంగా స్పందించడం పరిస్థితిని మరింత దిగజారుస్తోంది. జీతాల్లో భారీ వ్యత్యాసాలపై లెక్కలు చూపకుండా తప్పించుకోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై పారదర్శకత లేకపోవడం, సరైన వివరణ ఇవ్వకపోవడం వల్ల లెక్చరర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఇదే విధానం" అనే సమాధానం వెనుక అసలు నిజాలు ఏమిటి? అనే ప్రశ్న ఇప్పుడు పెద్ద చర్చగా మారింది.

తాల కోసం అప్పులు... కుటుంబాలపై భారము

సమయానికి జీతాలు అందకపోవడం గెస్ట్ లెక్చరర్ల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. నెలల తరబడి జీతాలు ఆలస్యమవ్వడంతో రోజువారీ ఖర్చులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు అన్ని కలిసి భారంగా మారుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో కొంతమంది లెక్చరర్లు అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని బాధతో చెబుతున్నారు. వడ్డీ భారంతో మరింత కుంగిపోతున్నామని, జీతం ఎప్పుడొస్తుందో తెలియని అనిశ్చితిలో జీవిస్తున్నామని వాపోతున్నారు. బోధన వృత్తిలో ఉన్నప్పటికీ, కనీస జీవన భద్రత లేకపోవడం దురదృష్టకరమని వారు పేర్కొంటున్నారు. వెంటనే జీతాలు విడుదల చేసి, లెక్చరర్ల ఆర్థిక సమస్యలకు పరిష్కారం చూపాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.

విచారణకు డిమాండ్

కాలేజీలో జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని గెస్ట్ లెక్చరర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. బిల్లుల్లో చూపించిన జీతాలు, వాస్తవంగా చెల్లించిన మొత్తాల మధ్య ఉన్న భారీ వ్యత్యాసంపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

జీతాల్లో కోతలకు బాధ్యులెవరో గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేస్తున్నారు. పారదర్శకత లేకుండా జరుగుతున్న చెల్లింపులు విద్యాసంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోతే, ఆందోళన కార్యక్రమాలకు దిగే అవకాశముందని లెక్చరర్లు హెచ్చరిస్తున్నారు. "న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అంటూ తమ సంకల్పాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
మార్చ్ । బుధవారం । 25 । 2026



# మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం సన్నాహాలు!

మన దునియా,హైదరాబాద్ :మార్చి 24

లోక్‌సభ ఎన్నికల నాటికే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చురుగ్గా కసరత్తు చేస్తోంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఇది మహిళా రిజర్వేషన్ల అమలుకు ఉ న్న ప్రస్తుత ప్రమాణాలను మారుస్తుంది. దీనివల్ల లోక్‌సభలో సభ్యుల సంఖ్య 543 నుంచి 816కు పెరగవచ్చు. అందులో 273 సీట్లు మహిళా ఎంపీలకు రిజర్వ్ చేయవచ్చు.ఈ బిల్లులపై ఏకాభిప్రాయం కోసం హోం మంత్రి అమిత్ షా సోమవారం సాయంత్రం ఎన్డీఏ, కాంగ్రెసేతర ప్రతిపక్ష పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఏకాభిప్రాయం కుదిరితే, ఈ వారంలోనే బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. రాజ్యాంగ సవరణ జరిగినా.. వాస్తవానికి, మహిళా రిజర్వేషన్ చట్టం 2023లో రాజ్యాంగానికి 106వ సవరణగా ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం, కొత్త జనాభా గణన తర్వాత మహిళా రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉంది. అయితే, కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, 2011 జనగణన సమాచారం ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదిస్తోంది. దీనివల్ల ఈ ప్రక్రియ సకాలంలో పూర్తవుతుందని,



రిజర్వేషన్లను అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో రెండు బిల్లులు.. . ఈ సమావేశం లో రెండు బిల్లులు ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. ఒకటి నారీ శక్తి వందన్ చట్టాన్ని సవరిస్తుంది. మరొకటి డీలిమిటేషన్ చట్టాన్ని సవరిస్తుంది. ఈ బిల్లులు ఆమోదం పొందాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. అందువల్ల, ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తోంది.

# తగ్గేదేలే...అంటున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి!

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో జీవన్ రెడ్డి కీలక భేటీ!

మన దునియా,జగిత్యాల జిల్లా:మార్చి 24

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నేపథ్యంలో నేడు ఆయన నివాసానికి పిసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ చీఫ్ సచిన్,విప్ అది శ్రీనివాస్, చేరుకున్నారు. ఈ క్రమంలో రాజి కుదిరిచ్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... పార్టీ రాజకీయ నిర్ణయాలతో జీవన్ రెడ్డి, చాలా ఇబ్బంది పడ్డారన్నారు. జీవన్ రెడ్డికి ఆయన అనుచరులకు అన్యాయం జరిగిందన్న ఆవేదన ఆయన మాటల్లో వ్యక్తం అయింది..అయినా మాజీ మంత్రి జీవన్ రెడ్డి,పట్టు వదలని విక్రమార్కుడిలా పార్టీ మార్పుపై పట్టు వీడేదిలే దని, ప్రాధాన్యం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందు కని మాట్లాడుతున్నారు. మొన్న మంత్రి శ్రీదర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ను పార్టీలో కొనసాగాలని కోరడంతో మీకో దండం అంటూ మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి ససేమిరా అనడంతో పాటు నిర్ణయంలో మార్పులేదని, పూర్తి వివరాలు 25న



వెల్లడిస్తానని జీవన్ రెడ్డి అన్నారు. అయితే తన నివాసం నుంచి మహేష్ కుమార్ గౌడ్, వెళ్లిపోయిన వెంటనే జీవన్ రెడ్డి, బయటకు వచ్చారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీలో ఇదే నా చివరి రోజు అని సంచలన ప్రకటన చేశారు. రేపు సమావేశం యధావిధి గా ఉంటుందని తెలిపారు ఇదే సమయంలో జీవన్ రెడ్డి ఇంటి పైన ఇందిరా భవన్ అనే పేరుతో ఉన్న ఫ్లెక్సీలను కార్యకర్త తొలగించారు.

# క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు సుప్రీంకోర్టు సంచలన తీర్పు

మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 24

షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను కొనసాగించలేరని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా , జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన బెంచ్ ఈ మేరకు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను అనుసరించే వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.

**క్రైస్తవంలోకి మారినందున ఎస్సీ, ఎస్టీ రక్షణ కావాలని పాస్టర్ పిటిషన్**

ఈ కేసు చింతడ ఆనంద్ అనే పాస్టర్‌కు సంబంధించింది. తాను క్రైస్తవ మతంలోకి మారి, గత పదేళ్లుగా పాస్టర్‌గా సేవలు అందిస్తున్నప్పటికీ, తనపై జరిగిన దాడి విషయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే, ఆయన బహిరంగంగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలతో నిరూపితమైంది. దీంతో, ఆయనపై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

**రాజ్యాంగ నిబంధనల వివరణ:**

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు ప్రకారం.. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలకు మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించరు. ఒక వ్యక్తి క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారినప్పుడు, సదరు మతాల్లో కుల వివక్ష లేదని భావిస్తారు కాబట్టి,



వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ధర్మాసనం వివరించింది. కేవలం ఎస్సీ సర్టిఫికేట్ కలిగి ఉన్నంత మాత్రాన, ఆచరణలో వేరే మతాన్ని అనుసరిస్తుంటే ఆ హోదా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది.

**అట్రాసిటీ చట్టం వర్తింపు**

ఈ తీర్పు వల్ల కలిగే ప్రధాన ప్రభావం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ఉంటుంది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారినట్లు నిర్ధారణ అయితే, ఆ వ్యక్తిపై జరిగే దాడులు లేదా అవమానాల విషయంలో అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడం సాధ్యపడదని కోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమపై ఉన్న ఎస్సీ చట్టం కేసులను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా కోర్టు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. మత మార్పిడి చేసుకున్న తర్వాత సదరు వ్యక్తి తిరిగి తన స్వమతంలోకి మారినట్లు ఆధారాలు ఉంటే తప్ప, ఎస్సీ హోదా పునరుద్ధరించకూడదని ధర్మాసనం పేర్కొంది.

**ఈ తీర్పుతో సంచలన మార్పులు**

ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న దళితుల రిజర్వేషన్లు , ఇతర చట్టపరమైన రక్షణలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. న్యాయపరంగా ఇది ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. మత మార్పిడి చేసుకున్న ఎంతో మందిఇప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నారు. ఎస్సీ , ఎస్టీ చట్టం కింద రక్షణ పొందుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో నేడు వర్షాలు?

మన దునియా,హైదరాబాద్:మార్చి 24



తెలుగు రాష్ట్రాల్లో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మార్చి నెల ముగియకముందే ఎండలు ముదురుతుండటంతో అటు హైదరాబాద్, ఇటు విజయవాడ ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు.ఈరోజు రెండు నగరాల్లోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. అయితే, పగటిపూట నిప్పులు చెరిగే ఎండ ఉన్నప్పటికీ, సాయంత్రం సమయానికి వాతావరణం చల్లబడి అక్కడక్కడా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. పగటి వేడి, సాయంత్రం వాన.. వెరసి నేడు వాతావరణం దోబూచులాడనుంది. భాగ్యనగరంలో నేడు ఉదయం నుంచే ఎండ తీవ్రత మొదలైంది. గరిష్టంగా 34లీజ ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉండగా, గాలిలో తేమ (69%) ఎక్కువగా ఉండటం వల్ల 25లీజ కే 27లీజ స్థాయి ఉక్కపోత అనిపించవచ్చు. మధ్యాహ్నం సమయానికి ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉన్నప్పటికీ, సాయంత్రం వేళల్లో వర్షం కురిసే అవకాశం 40 శాతం వరకు ఉంది. గాలి ఆగ్నేయ దిశ నుంచి గంటకు 5 మైళ్ల వేగంతో వీస్తోంది. రాత్రికి ఆకాశం నిర్మలంగా మారి ఉష్ణోగ్రత లు 23లీజ కి పడిపోవడం తో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా మారుతుంది.

## స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణి సర్పంచ్ దిడ్డి మోహన్ రావు

ములుగు జిల్లా మార్చి 24మన దునియా





తాడ్వాయి మండల లోని కాటాపూర్ 2 అంగన్వాడీ కేంద్రం లో సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అధ్యక్షతన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఈకార్యక్రమం ని ఉద్దేశించి సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ తల్లులు అంగన్వాడీ కేంద్రం లోనే తినాలని పిల్లలను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రం నకు పంపాలని సూచించడం జరిగినది తరువాత సర్పంచ్ దిడ్డి మోహన్ రావు ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు చేతుల మీదుగా కాటాపూర్ 2 6 ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణి చేయడం జరిగినది ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు వార్డ్ మెంబెర్స్ గంగెలి లక్ష్మి నవిత అంగన్వాడీ టీచర్స్ సమ్మక్క నిర్మల మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగినది

## కామన్‌పల్లిలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరం ప్రారంభం!!


ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చ్:24.



మండల పరిధిలోని కామన్‌పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా శిబిరాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్ మరియు ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించబడింది.వర్షాకాలం మరియు శీతాకాలం మార్పుల సమయంలో పశు వులకు సోకే ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు ఈ టీకాలు ఎంతో అవసరమని అధికారులు తెలిపారు.సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రామంలోని పశువుల కాపరులు,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలని కోరారు.పశుసంవర్ధక శాఖ సిబ్బంది గ్రామంలోని పశువులకు టీకాలు వేసి,వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,పశువైద్య సహాయకులు మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

మన దునియా,వరంగల్:మార్చి 24



ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను వరంగల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తులు సూచించారు. వరంగల్, హనుమకొండతో పాటు నర్సంపేట, పర్కాల కోర్టుల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, కుటుంబ, మోటార్ వాహనాలు, బ్యాంకు, చిట్ ఫండ్, ఎలక్ట్రిసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే మంచి అవకాశమని తెలిపారు.ఇప్పటికే ఎంపిక చేసిన కేసులకు నోటీసులు జారీ చేసి, రాజీ ద్వారా పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.న్యాయవాదులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ సంస్థలు సహకరించాలని కోరుతూ, కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను త్వరగా ముగించుకోవాలని సూచించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## గ్రామాల అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం అవసరం!!

**సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు - పేరం శ్రీనివాస్**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్ )మార్చి:24.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ..సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని కొనియాడారు.గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు వారధిలా పనిచేయాలని కోరారు.అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,పారదర్శకమైన పాలన అందించడంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారం ఉండాలని ఆకాంక్షించారు.నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య,కోశాధికారి శీల చంద్రశేఖర్,మందపల్లి కాంతయ్యలను పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సన్మానం అందుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్ మాట్లాడుతూ..తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.వార్తల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ,మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వాసాల నరేష్,ఉపాధ్యక్షులు జిల్లపెల్లి గోపాల్,సుతారి సుమలత-వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక పెద్ద మునిగల్ ఎస్ టీ రిజర్వ్ నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

**రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ఆర్ టీ ఐ ఎస్ ఎస్ ఫౌండర్ ూ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్**


**మన దునియా ప్రతినిధి కమలాపూర్ బచ్చల శ్రీకాంత్**



నల్గొండ జిల్లా పశ్చిమ ప్రాంత గిరిజన తండాల రాజకీయ భవిష్యత్తు మరియు సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్ టీ ఐ ఎస్ ఎస్,ఫౌండర్ ూ నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉండి ప్రస్తుతం ఉనికి కోల్పోయిన 'పెద్ద మునిగల్'ను తిరిగి నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 1950 మరియు 60వ దశకంలో పెద్ద మునిగల్ ఒక స్వతంత్ర రాజకీయ కేంద్రంగా, శక్తివంతమైన నియోజకవర్గంగా సేవలందించిన చరిత్ర ఉందని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ ప్రాంత గిరిజనులు తమ వేలాది ఎకరాల సారవంతమైన భూములను, తమ పూర్వీకుల ఆవాసాలను మరియు సర్వస్వాన్ని త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ప్రాజెక్టు ముంపు వల్ల ప్రజలు వికేంద్రీకరణకు గురయ్యారనే సాకుతో, 1970ల తర్వాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో పెద్ద మునిగల్ నియోజకవర్గ హోదాను రద్దు చేయడం గిరిజన జాతికి జరిగిన తీరని చారిత్రక అన్యాయమని, రాష్ట్రం సుభిక్షం కావడం కోసం మేము చేసిన త్యాగానికి ప్రతిఫలంగా మా రాజకీయ గుర్తింపునే కోల్పోవాల్సి రావడం అత్యంత బాధాకరమని బాబురామ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేవరకొండ మరియు నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో ముక్కలు ముక్కలుగా విడిపోయి, సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న చందంపేట, నేరడుగొమ్ము, డిండి (గుండ్లపల్లి) మరియు పెద్ద మునిగల్ మండలాలను ఏకం చేసి, 'పెద్ద మునిగల్' కేంద్రంగా నూతన ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయడమే ఇప్పుడున్న ఏకైక పరిష్కారమని ఆయన ప్రతిపాదించారు. ఈ నాలుగు మండలాల్లో 65 శాతానికి పైగా గిరిజన ఎస్ టీ జనాభా ఉంది కాబట్టి, రాజ్యాంగబద్ధంగా మరియు సామాజిక న్యాయం ప్రకారం దీనిని తప్పనిసరిగా రిజర్వ్ సీటుగా ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, భౌగోళికంగా దేవరకొండ నియోజకవర్గం చాలా విస్తృతమైనది కావడంతో మారుమూల తండాల ప్రజలు ఒక చిన్న పని కోసం 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల పాలన ప్రజలకు చేరువ కావడం లేదని ఆయన విశ్లేషించారు. మా భూములిచ్చాం, మా ఊర్లనిచ్చాం.. కానీ మా రాజకీయ ఉనికిని వదులుకోమని, 1970ల నాటి మా నియోజకవర్గ వైభవాన్ని మరియు మా చారిత్రక హక్కులను తిరిగి సాధించుకునే వరకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ తరపున మా పోరాటం ఆగదని, రాబోయే డీలిమిటేషన్ కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించి పెద్ద మునిగల్‌ను కొత్త ఎస్టీ నియోజకవర్గంగా ప్రకటించాలని కేతావత్ బాబురామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## మార్చి 24 ని ప్రపంచ క్షయ దినోత్సవం గా జరుపుకుంటారు ములుగు డిఎంహెచ్ఓ

**మన దునియా, వాజేడు :మార్చి24**




1882 మార్చి 24న జర్మన్ శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను కను గొన్నారు గొప్ప ఆవిష్కరణను గుర్తు చేసుకునేందుకు ఈరోజు చేయ దినోత్సవం గా పరిగణించినారు క్షయ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది దీని లక్షణాలు దగ్గు జ్వరం బరువు తగ్గడం రాత్రి చెమటలు పట్టటం ముఖ్య లక్షణాలు సరైన వైద్యం పూర్తిగా నయం అయ్యేవరకు తీసుకోవాలి అని డాక్టర్లు చూపిస్తున్నారు క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు గాలిలోకి సూక్ష్మ క్రిముల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది దగ్గెటప్పుడు నోరు మూసుకొని దగ్గాలి బాధితులని దూరం పెట్టకుండా వారికి మద్దతు ఇవ్వాలి సమయానికి పరీక్షలు చేయించుకోవాలి క్షయ వ్యాధికి మన గవర్నమెంట్ హాస్పిటల్ లో పూర్తి ట్రీట్మెంట్ ఉచితంగా ఇస్తారు మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలిఅని డాక్టర్స్ సూచనలు చేశారు అలా చేస్తే క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది వ్యాధి అవగాహన లేని వ్యక్తులకు అవగాహన కల్పించాలని ములుగు డిఎంహెచ్ఓ సూచన చేశారు

# 2026: తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు అలర్ట్.. ఫలితాలు విడుదల ఈ తేదీల్లోనే!




**మన దునియా,హైదరాబాద్, మార్చి 24**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి ఫలితాలపైనే ఉంది. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల నిరీక్షణకు తెరదించుతూ ఇంటర్ బోర్డు కసరత్తును ముమ్మరం చేసింది.ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.

**ఏప్రిల్ 10 లోపు ఫలితాలు**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం శరవేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ 3వ తేదీ నాటికి వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బోర్డు లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తర్వాతి మూడు రోజుల్లో సాంకేతిక ప్రక్రియ, కోడింగ్, డీకోడింగ్ పనులను పూర్తి చేసి.. ఏప్రిల్ 6, 8 లేదా 9 తేదీల్లో ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటును బట్టి ఈ తేదీల్లో ఒక రోజును ఖరారు చేయనున్నారు. మొత్తానికి ఏప్రిల్ 10 లోపు విద్యార్థుల చేతికి మార్కుల జాబితా అందనుంది.

**ఈసారి డబుల్ వాల్యుయేషన్.. తప్పులకు నో ఛాన్స్!**

గతంలో ఫలితాల వెల్లడిలో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి పేపర్‌ను రెండుసార్లు వాల్యుయేషన్ చేసేలా ఏర్పాట్లు చేసింది. తుది ఫలితాలను ప్రకటించే ముందు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన జరిగాకే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. వాల్యుయేషన్ కేంద్రాల్లో భారీ భద్రత ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ ప్రక్రియ సాగుతోంది. వాల్యుయేషన్ కేంద్రాలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య మరియు ఉన్నతాధికారులు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అనధికార వ్యక్తులకు ప్రవేశం నిషిద్ధం విధించారు వాల్యుయేషన్ విధుల్లో ఉన్న అధ్యాపకులకు ఇంటర్ బోర్డు ఈసారి రెమినరేషన్ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒక్కో అధ్యాపకుడు రోజుకు 25 నుంచి 30 పేపర్లు దిద్దేలా క్రమబద్ధీకరించారు. దీనివల్ల పని భారం తగ్గడమే కాకుండా పేపర్లను నిశితంగా పరిశీలించే అవకాశం కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తానికి పక్కా ప్లానింగ్‌తో వెళ్తున్న ఇంటర్ బోర్డు, ఈసారి ఎటువంటి వివాదాలకు తావులేకుండా రికార్డు సమయంలో ఫలితాలను ఇచ్చేందుకు సిద్ధమైంది.

## సాదుల ప్రసాద్ సౌందర్యల భూ ఆక్రమణ ఆపివేయాలి





**కీర్తిశేషులు సాదుల ప్రసాద్ సతీమణి సౌందర్యకు మద్దతుగా. మంగపేట మండల తెలంగాణ ఉద్యమకారులు**

**మంగపేట మార్చి 24: మన దునియా న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం గంపోనీగూడెం వై జంక్షన్ లో ఉన్నటువంటి స్థలాన్ని ఈ రోజు గురువారం నాడు ఉద్యమకారుల సంఘం గాదే శ్రీనివాసచారి తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ అధ్యక్షతన అత్యవసర సమావేశం క్రింది చర్చనీ అంశంపై విచారించి పత్రిక ప్రకటన ఇవ్వడానికి నిర్ణయించినది శ్రీనివాస చారి మాట్లాడుతూ మంగపేట మండల ప్రజలకు సాదుల ప్రసాద్ కు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి విడదీయరాని బంధం ఉంది ఆ రోజుల్లో రాష్ట్ర సాధన కోసం కీలకమైన పాత్ర వహించినటువంటి సాదుల ప్రసాద్ ం/శీ కిష్టయ్య, తేదీ 15- 9-1993 నాడు మంగపేట నివాసి "కీర్తిశేషులు" ఎక్కటి శేషారెడ్డి ం/వో రామకృష్ణారెడ్డి వద్ద మూడు గుంటలు నివాస స్థలం సర్వేనెంబర్ 143 నందు కొనుగోలు చేయునైనది ఈ స్థలంపై కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ ముసుగులో తెలంగాణ రాష్ట్ర సాధన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కీర్తిశేషుల సాదుల ప్రసాద్ కొనుగోలు చేసిన భూమిలో టిడిపి జెండా గద్దె నిర్మాణం ద్వారా స్థల దురాక్రమణ చేసే ప్రయత్నాన్ని మానుకోవాలి. సౌందర్య మాట్లాడుతూ పూర్తి ఆధారాలు డాక్యుమెంట్స్ అన్ని ఉన్నాయి. అధికారులు కూడా స్పందించి న్యాయం చేయాలని కోరుచున్నాము. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం, వివిధ కుల సంఘాలతో సాదుల సౌందర్యకు,మద్దతుగా, తీవ్ర నిరసన కార్యక్రమాలు, చేపట్టడం జరుగుతుందని విన్నవించుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం మండల కన్వీనర్ గాదే శ్రీనివాస చారి, మండల కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, చిలకమర్రి రాజేందర్, గూడ వాసుదేవమూర్తి, కోలగట్ల నరేష్ రెడ్డి,తో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులు అంధరూ సంఘటితం కావలసిన అవసరం ఉంది

**ములుగు జిల్లా మార్చి 24 మన దునియా**

ములుగు మండల మహాసభ చెన్న సాంబయ్య అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ నాయీబ్రాహ్మణసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ నాయీబ్రహ్మణులు అంధరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు ములుగు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని అదేకాకుండా ప్రతీ మండల కేంద్రంలో కూడా సాదించుకోవడానికి మండల కమిటీలను నిర్మించుకోవాలని పిలుపు నిచ్చారు అలాగే దేవాలయాలు జాతరలలో వృత్తిపై హక్కులు సాదించుకోవాలని క్షౌరవృత్తిపై కార్పొరేట్ దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు అనంతరం మండల నూతన కమిటీని గ్రామ కమిటీల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా వేల్పుకొండ శరబందం ఉపాధ్యక్షులుగా ముత్యాల రాజు ప్రధాన కార్యదర్శి గా ముత్యాల విష్ణు కోశాధికారి గా చెన్న సాంబయ్య సహాయ కార్యదర్శి గా తంగళ్ళపెల్లి నరేందర్ గారలను ఎన్నుకోవడం జరిగినది ఈ మావేశంలో పాల్గొన్న గ్రామ శాఖా అద్యక్ష, కార్యధర్శులు అబ్బపూర్ చిక్కుల స్వామి జాకారం చెన్న సాంబయ్య రామస్వామి ములుగు శరబందం ముత్యాల రాజు ముఖేష్ బండారుపల్లి మురహరి రామకృష్ణ చిన్నగుంటూరుపల్లె శ్రీనివాస్ దేవగిరిపట్నం రఘుపతి కాశిందేవిపేట ముత్యాల రవి సర్వాపూర్ ముత్యాల విష్ణు రాయణిగూడెం రాజు జంగాలపెల్లి రమేష్ ఇంచర్ల నరేందర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## అసోసియేట్ ఎన్సిసి అధికారులకు మేధో సదస్సు లాల్ బహదూర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు

**మన దునియా ప్రతినిధి కమలాపూర్, బచ్చల శ్రీకాంత్**

ఉమ్మడివరంగల్ మరియు ఉమ్మడి ఖమ్మం ఎన్సిసి వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో అసోసియేట్ ఎన్సిసి అధికారులకు," మేధో సదస్సు "నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు . ఈ కార్యక్రమం వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాల్కర్ వీరు చక్ర, పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సు 250 పై చిలుకు అధికారులు ఈ ప్రత్యేక సదస్సులో కార్గిల్ యుద్ధంలో టైగర్ హిల్స్ పై జాతీయ జెండా నెగిరేసిన ఆర్మీ ఉన్నతాధికారి మరియు వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు, ఎంపిక విధానం, రెండవ ఆర్మీ ఉపదలం ద్వారా ఆర్థిక సహాయం, కళాశాలలో ,పాఠశాలల స్థాయిలో శిక్షణ పద్ధతులపై కమాండింగ్ అధికారుల చేత ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. భారత ఆర్మీలో ప్రవేశాలు పొందడానికి ఎన్సిసి ఒక రాజబాటని యూనిఫామ్ ఆర్గనైజేషన్లో జాయిన్ కావడానికి గ్రౌండ్ లెవెల్ లో అసోసియేట్ ఎన్సిసి అధికారులు ముఖ్యపాత్ర నిర్వహించాలని యువ రక్తాన్ని దేశ రక్షణ రంగానికి కనెక్ట్ చేయడంలో ఎన్సిసి క్యాడేట్లో మరింత చైతన్యం తీసుకురావాలని అలసత్వం వహించకుండా కఠోరమైన క్రమశిక్షణ ద్వారా దేశభక్తిని పెంచి భారత రిపబ్లిక్ దేకు, జాతీయ సమైక్యతకు ,జాతి అడ్వెంచర్ క్యాంపులకు , తల సైనిక క్యాంపుకు, స్పెషల్ ఎన్ఐసి వంటి సెంటలు ఆర్గనైజ్డ్ క్యాంపుల్లో క్యాడేట్లలో మనోధైర్యాన్ని నింపాలని పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం మూడు గంటల వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. పటిష్టమైన దేశ రక్షణ కోసం ఎన్సిసి క్యాడేట్స్ను సిద్ధం చేసి వారిలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి కృషి చేయాలని దేశభక్తి కలిగిన పౌరులకు తయారుచేయడానికి గురువులుగా మీరు బాధ్యత నిర్వహించాలని శిక్షణాధికారులకు గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నిమ్బాకర్ వీర్ చక్ర తెలిపారు. 2026 జనవరిలో వరంగల్



గ్రూప్, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ఎక్కువ మందిని ఢిల్లీ కవాతులో పాల్గొన్న ఏకైక వరంగల్ గ్రూపు క్యాడేట్స్ను ఘనంగా బహుమతుల ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో వివిధ బెటాలియన్ల కమాండింగ్ అధికారులు ప్రత్యేక అంశాలపై పవర్ పాయింట్ స్టేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు ఇందులో కల్నల్ ఎస్ఎస్ రామదురై. కల్నల్ పి పి కిషోర్, కల్నల్ సంజయ్ కుమార్ బట్రా, ఆడమ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ తెన్నేటి, వింగ్ కమాండర్ ఆర్య, ఎన్సిసి లో వచ్చిన నూతన మార్పులపై అప్డేట్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, లెఫ్టినెంట్ డాక్టర్ ఎస్ స్వామి, ఫ్లయింగ్ ఆఫీసర్ సందీప్, ఫ్లయింగ్ ఆఫీసర్ ప్రసాద్, లెఫ్టినెంట్ ఓంకార్, లెఫ్టినెంట్ సబిత, కెప్టెన్ రణధీర్, మునిజందర్ రెడ్డి, చీఫ్ ఆఫీసర్ రవీందర్, రాజమాణిక్యం,మరియు పదవ తెలంగాణ బెటాలియన్, ఎనిమిదవ గర్ల్స్ బెటాలియన్, నాల్గవ ఎయిర్ ఫోర్స్ బెటాలియన్, ఒకటవ టెక్నికల్ సిటిఆర్ బెటాలియన్, 11వ బెటాలియన్ ఖమ్మం అసోసియేట్ ఎన్సిసి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలి









**వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి**

**అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా మార్చి 24 మన దునియా**

గోవిందరావుపేట మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో వివిధ దశ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని అంగన్వాడీ కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మండల కేంద్రం లో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు ఇప్పటి వరకు ప్రారంభించినవి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు మిగిలినవి ఏఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు నర్సరీలలో పెంచే మొక్కలను వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు పూల చెట్లతో పాటు పండ్ల చెట్లను నీడనిచ్చే చెట్లను పెంచే విధంగా చూడాలని వర్షాకాలం నాటికి ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెట్లు నాటే విధంగా అవగాహన కల్పించాలని చెట్లతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని అన్నారు జిల్లాలో సరిపడా మొక్కలను సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు పిల్లల ఎత్తు బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు ప్రీ-స్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని టీచర్లకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్య నారాయణ ఎంపిఓ మమత స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పినపాక అభివృద్ధికి వినతి

**పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం**

**మన దునియా,మణుగూరు: పినపాక:మార్చి 24**



మణుగూరు: పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నెలకొన్న పలు ప్రాధాన్య సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

తాగునీరు మౌలిక వసతులు

నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరతను తొలగించి, పాత రహదారుల మరమ్మతులు చేపట్టడంతో పాటు కొత్త రహదారులు నిర్మించాలని అభ్యర్థించారు.

వ్యవసాయం భూముల సమస్యలు

వ్యవసాయానికి సంబంధించిన భూముల సమస్యలు, ముఖ్యంగా పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య రంగం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని, వైద్య సిబ్బంది మరియు పరికరాల కొరతను నివారించాలని సూచించారు.

విద్యా రంగం

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అదనపు తరగతి గదుల నిర్మాణం, అవసరమైన సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని తెలిపారు. మణుగూరు అభివృద్ధిమణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ వినతిపత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

## వైరాలో ఏసీబీ దాడి -- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అరెస్ట్

**మన దునియా,ఖమ్మం జిల్లా:మార్చి 24:**




ఖమ్మం జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ) అధికారులు భారీగా దాడి నిర్వహించి వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. ప్రసాద్‌ను ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు.

కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్

వివరాల్లోకి వెళితే, పెనుబల్లి ప్రాంతానికి చెందిన ఒక కాంట్రాక్టర్ ఇటుకల రవాణా కోసం తన వాహనాలకు అనుమతులు తీసుకునే క్రమంలో, ఇన్స్పెక్టర్ ప్రసాద్ నెలకు రూ.24,800 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇందులో ప్రతి టిప్పర్‌కు రూ.3,200, ప్రతి ట్రాక్టర్‌కు రూ.2,200 చొప్పున డబ్బులు కోరినట్లు సమాచారం.

ఏసీబీకి ఫిర్యాదు -- పన్నాగం

లంచం ఇవ్వాల్సి రావడంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీనిపై స్పందించిన అధికారులు ప్రణాళిక రచించి మంగళవారం దాడి నిర్వహించారు.

ఆర్టీవో కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత

ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి, ఇన్స్పెక్టర్ ప్రసాద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతని ప్రైవేట్ అసిస్టెంట్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

ఏసీబీ అధికారుల చర్యలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఇద్దరినీ అరెస్ట్ చేసి, తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అవినీతి పై కఠిన చర్యలు కొనసాగుతాయి అని ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

## పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...



ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# అశ్వాపురం మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు






**పట్టించుకునే వారే లేరా...?**

**సామాజిక సేవకులు కర్నె బాబురావు**

**తహసీల్దార్, ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ పిర్యాదు..**

**మన దునియా,అశ్వాపురం: మార్చి 24**

అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసిన అధికారులు పట్టించుకోక పోవడంపై అనేక అనుమానాలు ఉన్నాయని,సామాజిక సేవకులు కర్నె బాబురావు అన్నారు. మంగళవారం పలు గ్రామాల పరిధిలో కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కొనసాగుతున్నా బట్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, తహసీల్దార్ మణిధర్,ఫారెస్ట్ డివిజనల్ అధికారికీ మసూద్, మండల పంచాయతీ అధికారి, విద్యుత్ శాఖ ఏఈ కీ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ, తుమ్మలచెరువు సమీప గ్రామాలలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున ఇటుకబట్టీలు నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగ కొనసాగుతున్నాయన్నారు . ఇటుకబట్టీల ఏర్పాటుకు పలుశాఖల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోవడంలేదన్నారు. సంబంధిత అధికారులు కుమ్మక్కవడం తో ఈ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని ఆరోపించారు.ఇటుక బట్టీలకు ఉపయోగించి కలప, మట్టి కోసం బట్టీల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని,బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటుంటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోగా, బట్టీల వద్దే అరకొర సౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్నారు. అంతేకాకుండా సమీప అడవుల నుండి వందల కొద్ది చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయన్నారు. పట్టించు కోవాల్సిన ఫారెస్ట్ అధికారులు కనీసం బట్టీల వైపు చూడటం లేదన్నారు. కొన్ని బట్టీలు ప్రభుత్వ, అటవీ భూముల్లో కూడా నిర్వహిస్తున్నారని, అసైన్మెంట్ పట్టాల పేరుతో రైతుబంధును కూడా దిగమింగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బోరు ఉండి వ్యవసాయం చేసుకునే రైతులకు మాత్రమే ప్రభుత్వం ఉచిత కరెంట్ ను 24 గంటల పాటు అందిస్తోందని, ఇటుక బట్టీలకు కావాల్సిన బోరు నీటికి ఉచిత కరెంట్ మీటర్ ఉండడంతో వేలాది యూనిట్లు కరెంట్ వాడుతూ ప్రభుత్వంకు గండి కొడుతున్నారన్నారు. పేదల ఇళ్లలో ఒక్క రోజు బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేసే విద్యుత్ అధికారులు ఇటుక బట్టీలలో నిత్యం ప్రతి రోజు కరెంట్‌ను వేలాది యూనిట్లను వాడుతున్నా కంటికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కరెంట్ లోకల్ లైన్‌మెన్లకు నెల మామూళ్లు ఉండడంతోనే వాటి జోలికి వెళ్లడం లేదని సర్వత్రా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిని అరికట్టాల్సిన అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని,రాజకీయ ఒత్తిళ్లు, మామూళ్లు , ఇతరత్రా వ్యవహా రాలతో క్షేత్ర స్థాయిలో ఎలా ఉంటున్నా తమకేమి సంబంధం లేదనే తరహాలో వ్యవహరించడం తగదన్నారు.అటవీశాఖ అధికారులు గతంలో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నా ఇప్పటివరకు చర్యలు లేకపోవడం ఏమిటని,ఏజెన్సీలో వాల్టా చట్టానికి కొందరు తూట్లు పొడుస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని, పచ్చని చెట్లపై గొడలి వేటు పడుతున్నా ఫారెస్ట్ అధికారులకు ఏమి కనిపించడం లేదన్నారు. కొందరు మండల అధికారులు నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇటుక వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని బాబురావు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పొల్యూషన్ బోర్డ్, జిల్లా కలెక్టర్,తాహసిల్దార్, ఇతర అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వెలిసి న ఇటుక బట్టీలపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుని, సదరు కార్మికులకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## ఈ సమస్య ఉన్నా సరైన తిండి తింటే బరువు తగ్గడం పెద్ద కష్టమేం కాదట



పీసీఓఎస్ ఒకసారి వచ్చిన తర్వాత చాలా కాలం పాటు సమస్యలు కలిగిస్తుంది. ఇది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా బరువు పెరగడం చాలా సాధారణం. కొంతమంది మాత్రం బరువు తగ్గలేమనుకుంటారు. కానీ ఇది కరెక్ట్ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో బరువును తగ్గించవచ్చు.పీసీఓఎస్ ఉన్న వారిలో ఇన్సులిన్ హార్మోన్ సరిగా పని చేయదు. దీని వలన గ్లూకోజ్ స్థాయిలు పెరిగి శరీరానికి ఇన్సులిన్ తగిన విధంగా స్పందించదు. దీని ఫలితంగా శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. ఇలా శరీర బరువు పెరుగుతుంది. అయితే ప్రతిరోజూ తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి బరువును నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. కానీ పీసీఓఎస్ ఉన్నవారిలో ఈ మంచి బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. అందుకే పెరుగు, చద్దన్నం, పచ్చళ్ళు, ఇడ్లీ, దోసె లాంటి పులియబెట్టిన పదార్థాలు తీసుకోవడం మంచిది.ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలేయదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యత కూడా చక్కబడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశాలు పెరుగుతాయి. ఓట్స్, బ్రొకోలి, అవకాడో, బెర్రీస్, తృణధాన్యాలు, యాపిల్స్ వంటి ఫలాలు తినడం మంచిది.పీసీఓఎస్ ఉన్నవారిలో శరీర వాపు ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా వాపు ఉండడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. దీన్ని తగ్గించేందుకు మెడిటెరేనియన్ డైట్ ఉపయోగపడుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె వంటివి ఉండాలి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలను ఆహారంలో చేర్చటం శరీరానికి మేలు చేస్తుంది. కొవ్వులంటే బరువు పెరుగుతుందనే భయం చాలా మందిలో ఉంటుంది. కానీ మంచి కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. అవకాడో, ఆలివ్ నూనె, నట్స్, కొబ్బరి నూనె వంటివి తినడం వల్ల ఆకలిని తగ్గించవచ్చు. దీని వలన బరువు తగ్గడం సులభమవుతుంది. కేవలం క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉండాలి. గుడ్లు, పాలు, మాంసం, చేపలు లాంటి ప్రోటీన్ ఉన్న ఆహారం తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. ప్రతివారం కనీసం మూడు రోజులు బరువులెత్తే వ్యాయామాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుంది. పూర్తి నిద్ర, ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం చేయడం వల్ల కూడా బరువు తగ్గడంలో సహాయం చేస్తాయి.

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

## కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ | బుధవారం | 25 | 2026


# ఆర్సీబీ కీలక నిర్ణయం.. తొక్కిసలాట మృతుల జ్ఞాపకార్థం 11 సీట్లు రిజర్వ్..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ సమీపిస్తున్న వేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(=జదీ) ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. నిరుడు చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట (ఘ్ఖఎజూవఎవ)లో మృతి చెందిన 11 మంది అభిమానులను ఆర్సీబీ స్మరించుకోనుంది. విజయోత్సవ యాత్రలో పాల్గొనేందుకు వచ్చి అసువులు బాసిన ఆ పదకొండు మంది అభిమానుల జ్ఞాపకార్థం ప్రతి మ్యాచ్‌కు 11 సీట్లు రిజర్వ్ చేయాలని ఆర్సీబీ యాజమాన్యం, కర్నాటక క్రికెట్ సంఘం నిర్ణయం తీసుకున్నాయి.పంతొమ్మిదో సీజన్‌లో ఆరంభ పోరుకు మరో నాలుగు రోజులే ఉంది. ఈసారి డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆడబోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక నిర్ణయం తీసుకుంది. నిరుడు జూన్ 4వ తేదీన చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన 11 మంది అభిమానుల జ్ఞాపకార్థం ప్రతి మ్యాచ్‌లో 11 సీట్లను రిజర్వ్ చేయాలని ఆర్సీబీ, కర్నాటక క్రికెట్ సంఘం భావిస్తున్నాయి. ఈ విషయాన్ని బెంగళూరు యాజమాన్యం ధ్రువీకరించింది. ఇదివరకే ఆ 11 మంది కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ఆర్సీబీ ఇప్పుడు మైదానంలో వారికి ప్రత్యేక గౌరవం కల్పించనుంది.

తొక్కిసలాట జరిగిందిలా..!

ఐపీఎల్ 18వ సీజన్ ఛాంపియన్‌గా అవతరించిన ఆర్సీబీ మరుసటి రోజే కర్నాటకలో విజయయాత్రకు పిలుపునిచ్చింది. విధాన సౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకూ విక్టరీ పరేడ్‌లో నిర్వహిస్తామని, అభిమానులు భారీగా తరలిరావాలని బెంగళూరు ఫ్రాంచైజీ కోరింది. కానీ, అందుకు తగిన భద్రతా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. అందుకే తొక్కిసలాటకు ఆర్సీబీ యాజమాన్యమే ప్రథమ దోషి అని క్యాట్ అభిప్రాయపడింది.

'ఐపీఎల్ విజేతగా నిలిచిన తర్వాత బెంగళూరు టీమ్ ఎక్స్ వేదికగా విక్టరీ పరేడ్ పోస్ట్ పెట్టింది. ఆ పోస్ట్ చూసిన ఫ్యాన్స్ జూన్ 4న చిన్నస్వామికి భారీగా తరలివచ్చారు. 35 వేల సామర్థ్యం ఉన్న స్టేడియానికి 2.5లక్షల మంది రావడంతో పోలీసులు వాళ్లను అదుపు చేయలేకపోయారు. పైగా వాళ్లకు అంతమందిని నియంత్రించేందుక అవసమరైన బలగాలను సమకూర్చుకునే సమయం కూడా లేకపోయింది. అయినా పోలీసులేమీ దేవుళ్లు కాదు కదా.. అంతా క్షణాల్లో అదుపు చేయడానికి. సో.. ఈ దుర్ఘటనకు పోలీసుల నిర్లక్ష్యమే కారణమని చెబుతూ ఆర్సీబీ యాజమాన్యం తప్పించుకోవడానికి లేదని క్యాట్ వెల్లడించింది. చిన్నస్వామి తొక్కిసలాట తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా(ఙవజయఙ్ ఘ్ఖఅఎఖ్ఖ) సైతం ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా విక్టరీ పరేడ్ జరపడాన్ని ఖండించాడు. దాంతో, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కర్నాటక ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఫలితంగా ఆర్సీబీ, కర్నాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ ప్లానింగ్ సంస్థపై కేసులు నమోదయ్యాయి. అనంతరం కేసీసీఏ సెక్రటరీ ఏ శంకర్, కోశాధికారి జయరామ్ రాజీనామా చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా బీసీసీఐ మార్గదర్శకాలు జారీ చేసింది.



# మ్యాచ్ విన్నర్‌కు షాకిచ్చిన ఆర్సీబీ.. అత్యాచార నిందితుడు యశ్ దయాల్‌పై వేటు..!



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. అత్యాచార నిందితుడైన పేసర్ యశ్ దయాల్(ఖంప్త ఖుఖుశ్రీ)పై వేటు వేసింది ఆర్సీబీ. ఈ ఏడాది దయాల్ తమ ఫ్రాంచైజీ తరఫున ఆడడం లేదని డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బొబత్(వీశీ దీశీఫ్) వెల్లడించాడు. అయితే.. అతడి కాంట్రాక్ట్‌ను మాత్రం రద్దు చేయడం లేదని బొబత్ తెలిపాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అతడిని ఆడించవద్దని ఫ్రాంచైజీ భావిస్తున్నట్టు బొబత్ పేర్కొన్నాడు.పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌కు పలువురు ఆటగాళ్లు దూరమవుతున్నారు. వీరిలో చాలామంది గాయం కారణంగా టోర్నీకి అందుబాటులో ఉండడం లేదు. ఆర్సీబీ ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. యువ పేసర్ యశ్ దయాల్ ఏకంగా సీజన్ మొత్తం దూరమవ్వనున్నాడు. అలాగని అతడు గాయపడలేదు. బెంగళూరు యాజమాన్యమే అతడిపై వేటు వేసింది. అత్యాచారం కేసులో నిందితుడైన దయాల్‌కు ఈసారి స్క్వాడ్‌లో చోటు లేదని ఆర్సీబీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ మో బొబత్ స్పష్టం చేశాడు. 'యశ్ దయాల్ ఆర్సీబీ స్క్వాడ్‌లో చేరడం లేదనే విషయాన్ని మీ అందరికి తెలియజేస్తున్నా. ప్రస్తుతం అతడు వ్యక్తిగత జీవితంలోని కొన్ని పరిస్థితులు ఎదుర్కొంటున్నాడు. ఇప్పటివరకూ మేము అతడికి మద్దతుగా నిలిచాం. పంతొమ్మిదో సీజన్ కోసం మేము దయాల్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ విషయం స్పష్టమవుతుంది. అయితే.. అతడి కాంట్రాక్ట్ కొనసాగుతుంది. దయాల్‌తో మేము తరచూ మాట్లాడుతున్నాం. ఈ రోజు ఉదయం కూడా నేను అతడితో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితుల్లో అతడిని ఫ్రాంచైజీకి దూరంగా ఉంచడమే మంచిదని భావించాం. అందుకే స్క్వాడ్‌లో అతడు చేరడం లేదు. ఈ విషయంపై ఇప్పుడే కామెంట్ చేయదలచుకోలేదు' అని మీడియా సమావేశంలో బొబత్ వెల్లడించాడు.

# కోల్‌కతా వైస్ కెప్టెన్‌గా రింకూ సింగ్.. కారణమిదే..!




భారత క్రికెటర్, పొట్టి వరల్డ్‌కప్ హీరో రింకూ సింగ్ కు ప్రమోషన్ లభించింది. ఐపీఎల్‌లో సంచలన ఆటతో వెలుగులోకి వచ్చిన రింకూ వైస్ కెప్టెన్‌గా పదోన్నతి పొందాడు. పంతొమ్మిదో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖశీశ్రీఎ్ఘు ఖఅఅస్త్రప్త్ =అఎవతీం) కెప్టెన్ అజింక్యా రహానేకు ఈ సిక్సర్ల వీరుడు డిప్యూటీగా వ్యవహరించనున్నాడు. ఫినిషర్‌గా రాణిస్తున్న ఈ లెఫ్ట్ హ్యాండర్‌కు వైస్ కెప్టెన్సీ ఇస్తున్నట్టు మంగళవారం కోల్‌కతా ఫ్రాంచైజీ వెల్లడించింది.ఐపీఎల్‌కు గడువు సమీపిస్తున్న వేళ ఫ్రాంచైజీలు నైట్ ఈవెంట్లతో అభిమానులను అలరిస్తున్నాయి. నైట్స్ అన్‌ప్లగింగ్ పేరుతో కోల్‌కతా నైట్ రైడర్స్ మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా కెప్టెన్ అజింక్యా రహానేకు డిప్యూటీగా రింకూ సింగ్ వ్యవహరిస్తారని ఫ్రాంచైజీ వెల్లడించాడు. ఫినిషర్ రింకూకు అదనపు బాధ్యతలు ఇవ్వడంపై హెడ్‌కోచ్ అభిషేక్ నాయర్ ఏమన్నాడంటే..? 'వైస్ కెప్టెకి రింకూ బాగా సరిపోతాడు. నేను కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరినప్పుడు.. సహాయక సిబ్బందిగా ఉన్నప్పుడు నా తొలి జ్ఞాపకం రింకూ సింగ్‌తో పని చేయడం. ఇప్పుడు హెడ్‌కోచ్ అయ్యాను. ఏళ్లుగా రింకూ సింగ్ క్రికెటర్‌గానే కాదు నాయకుడిగానూ ఎదగడం మనం చూశాం. గత రెండు మూడు సీజన్లలో అతడి ప్రదర్శన అద్భుతం. ఫీల్డింగ్‌నూ అతడు చురుకుగా కదులుతాడు. మొత్తంగా జట్టు కోరుకునే వ్యక్తి అతడు. పవర్ హిట్టరైన అతడికి అదనపు బాధ్యతలు ఇవ్వాల్సిన సమయం వచ్చిందని భావించాం. వరల్డ్‌కప్ ఛాంపియన్ కూడా అయిన రింకూకు వైస్ కెప్టెన్సీ ఇవ్వడానికి ఇదే సరైన సమయం. ఈ బాధ్యతను స్వీకరించి..జట్టును విజయబాటలో నడుపుతాడని ఆశిస్తున్నా' అని అభిషేక్ నాయర్ పేర్కొన్నాడు.

ఐదు సిక్సర్లతో..

ఐపీఎల్ 2023 సీజన్‌లో రింకూ సింగ్ పేరు మార్మోగిపోయింది. గుజరాత్ టైటాన్స్ బౌలర్ యశ్ దయాల్ వేసిన ఆఖరి ఓవర్లో వరుసగా ఐదు సిక్సర్లతో కోల్‌కతాను ఒంటిచేత్తో గెలిపించాడు రింకూ. విధ్వంసక ఆటతో కోల్‌కతా బ్యాటింగ్‌లో కీలక ఆటగాడిగా ఎదిగిన రింకూను 18వ సీజన్ కోసం రూ.13 కోట్లకు అట్టిపెట్టుకుంది. నిరుడు ఈ చిచ్చరపిడుగు 206 పరుగులు సాధించాడు.

# ఐపీఎల్ నుంచి వైదొలిగిన ఢిల్లీ ఓపెనర్.. హ్యాట్రిక్ పేసర్‌ను కొనేసిన చెన్నై..!

మరో నాలుగు రోజుల్లో ఐపీఎల్ సందడికి తెరలేవనుండగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద షాక్ తగిలింది. విధ్వంసక ఓపెనర్ బెన్ డకెట్ (దీవఅ ఱబఎెవ్) ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. జాతీయ జట్టుకు ప్రాధాన్యం ఇవ్వాలని భావించి కఠినమైన నిర్ణయం తీసుకున్నట్టు డకెట్ వెల్లడించాడు. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ పేసర్‌ను పట్టేసింది. గాయంతో టోర్నీకి దూరమైన నాథన్ ఇల్లిస్ స్థానంలో ఆస్ట్రేలియాకే చెందిన స్పెన్సర్ జాన్సన్‌తో సీఎస్కే ఒప్పందం చేసుకుంది. పంతొమ్మిదో సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తురుపుముక్క అవుతాడనుకున్న బెన్ డకెట్ ఊహించని షాకిచ్చాడు. మరో నాలుగు రోజుల్లో టోర్నీ ఉందనగా నేను వైదొలుగుతున్నా అని బాంబ్ పేల్చాడు. 'ఐపీఎల్ నుంచి వైదొలగాలని నేను చాలా కష్టమైన నిర్ణయం తీసుకున్నా. ఇంగ్లండ్‌కు ఆడాలనేది నా చిన్నప్పటి కల. ఇంగ్లండ్ క్రికెట్ కోసం ఏదైనా ఇవ్వాలనకుంటున్నా. వేసవిలో సిరీస్‌ల కోసం శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నా. ఢిల్లీ యాజమాన్యం, అభిమానులు నన్ను క్షమించండి' అని డకెట్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వెల్లడించాడు. మినీ వేలంలో రూ.2 కోట్లు పలికన డకెట్‌పై ఢిల్లీ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ, నిరుడు హ్యారీ బ్రూక్ మాదిరిగా అతడు తీరా సీజన్ ప్రారంభానికి ముందు ఢిల్లీకి షాకిచ్చాడు. అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ తొలి పోరులో తలపడనుంది.ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ కొత్త పేసర్‌ను తీసుకుంది. తొడ కండరాల గాయంతో నాథన్ ఎల్లిస్ ఐపీఎల్‌కు దూరమవ్వడంతో అతడి స్థానంలో స్పెన్సర్ జాన్సన్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది. వ్యక్తిగత కారణాలతో పాకిస్థాన్ సూపర్ లీగ్ నుంచి తప్పుకున్న ఈ స్పీడ్‌స్టర్ ఇప్పుడు ఐపీఎల్‌లో చెలరేగాలని భావిస్తున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తమ తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను మార్చి 30న ఢీకొట్టనుంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ.. ఏపీలో ఫిల్మ్ సిటీ, షూటింగ్‌లపై కీలక చర్చలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేదికగా ఒక ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. బాలీవుడ్ దిగ్గజ నటుడు సంజయ్ దత్, తన బృందంతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలోని సీఎం ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశం జరిగింది. సంజయ్ దత్‌తో పాటు గౌరవ్ దూబే, కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వంటి ప్రముఖులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, సంజయ్ దత్ కాసేపు ఏకాంతంగా కూడా మాట్లాడుకున్నారు. రాష్ట్రంలో సినిమా రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సంజయ్ దత్ ముఖ్యమంత్రికి వివరించారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ సిటీ నిర్మాణానికి ఉన్న అవకాశాలను సీఎం వివరించారు. విశాఖపట్నం లాంటి నగరాల్లో బాలీవుడ్ సినిమాల షూటింగ్‌లకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సింగిల్ విండో క్లియరెన్స్ విధానంపై సీఎం క్లారిటీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం సినిమా రంగానికి ఇచ్చే ప్రోత్సాహకాలను సంజయ్ దత్ బృందం ఆసక్తిగా అడిగి తెలుసుకుంది. కేవలం నటుడిగానే కాకుండా, చిత్ర నిర్మాణ రంగంలో కూడా అనుభవం ఉన్న సంజయ్ దత్ బృందాన్ని ఏపీలో స్టూడియోలు లేదా పోస్ట్ ప్రొడక్షన్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. సినిమా షూటింగ్‌లకు ఏపీని కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఫిలిం స్టూడియోలు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా ప్రణాళికలు ఉన్నామని సంజయ్ దత్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తద్వారా సినిమా, వినోద రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి సంజయ్ దత్‌ను కోరారు.

## విశాఖలో నటి శ్రుతి హాసన్ సందడి.. ఆమెను చూసేందుకు ఎగబడ్డ ఫ్యాన్స్

విశాఖపట్నంలో నటి శ్రుతి హాసన్ సందడి చేశారు. ఓ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ఆమె ప్రారంభించారు. ఇక, తమ అభిమాన నటి షోరూం ప్రారంభోత్సవానికి రావడంతో ఆమెను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షోరూం ప్రారంభోత్సవం అనంతరం శ్రుతి హాసన్ అభిమానులతో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రుతి హాసన్‌తో పాటు ఎమ్మెల్యేలు సి.హెచ్. వంశీ కృష్ణ, వి. రామకృష్ణ బాబు కూడా పాల్గొన్నారు.






## రణవీర్ సింగ్ విశ్వరూపం.. రికార్డులను తుడిచిపెడుతున్న 'ధురంధర్'

బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర ఆవిష్కృతమవుతోంది. యువ నటుడు రణవీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, రంజాన్ సెలవులను అందిపుచ్చుకుని కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్ల గ్రాస్ మార్కును అధిగమించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో థియేటర్లు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా రణవీర్ సింగ్ నటన, ఆదిత్య ధర్ మేకింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం కూడా సినిమా స్థాయిని పెంచింది. ఈ చిత్రం సృష్టిస్తున్న ప్రభంజనం ముందు పాత రికార్డులు కొట్టుకుపోతున్నాయి. 'గదర్-2', 'జైలర్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లను 'ధురంధర్' కేవలం నాలుగు రోజుల్లోనే దాటేయడం విశేషం. ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 114 కోట్లు వసూలు చేయడం దీని జోరుకు నిదర్శనం. తాజా ట్రేడ్ నివేదికల ప్రకారం ఈ చిత్రం సోమవారం కూడా బాక్సాఫీస్ వద్ద తన పట్టు నిలుపుకుంది. సాక్‌నిల్క్ (ఝుఎఅఉశ్రీఎ) రిపోర్ట్ ప్రకారం పనిదినాల్లోనూ మంచి ఆక్యుపెన్సీతో నడుస్తుండటంతో, బుధవారానికల్లా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రణవీర్ సింగ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. ఇదే ఊపు కొనసాగితే, భారతీయ సినిమా చరిత్రలో టాప్-5 చిత్రాల సరసన నిలవడం ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## ఆదిత్య ధర్ 'బాక్సాఫీస్ కా బాప్'.. 'ధురంధర్ 2'పై రజనీకాంత్ కితాబు

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమాపై తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. దర్శకుడు ఆదిత్య ధర్‌ను "బాక్సాఫీస్ కా బాప్" (బాక్సాఫీస్‌కు తండ్రి లాంటివాడు) అంటూ కితాబివ్వడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సోమవారం రజనీకాంత్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "'ధురంధర్ 2' అద్భుతమైన సినిమా. ఆదిత్య ధర్, బాక్సాఫీస్ కా బాప్. రణ్‌వీర్, చిత్ర బృందానికి అభినందనలు. ప్రతి భారతీయుడు తప్పక చూడాల్సిన సినిమా. జై హింద్" అని పోస్ట్ చేశారు. రజనీకాంత్ ప్రశంసపై దర్శకుడు ఆదిత్య ధర్ భావోద్వేగంగా స్పందించారు. "సార్, మేమంతా వినోదానికి మిమ్మల్నే ఒక బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాం. దశాబ్దాలుగా మమ్మల్ని నవ్విస్తూ, ఏడిపిస్తూ, విజిల్స్ వేయించిన మీ మ్యాజిక్ ఇప్పటికీ కొనసాగుతోంది. అలాంటి మీరు మా సినిమాను 'తప్పక చూడాలి' అనడం నా జీవితంలో అతిపెద్ద సూపర్ స్టార్ మూమెంట్. మీ ఆశీర్వాదానికి మాటల్లో చెప్పలేనంత కృతజ్ఞతలు" అని ఆయన పేర్కొన్నారు. 'ధురంధర్ 2' ఇటీవలి కాలంలో భారతీయ సినిమాలో అతిపెద్ద బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచింది. దేశవ్యాప్తంగా అన్ని భాషల్లోనూ ఈ చిత్రం భారీ వసూళ్లు సాధిస్తోంది. ఆయుష్మాన్ ఖురానా, అనుపమ్ ఖేర్ వంటి ప్రముఖులు సైతం ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు. అయితే, యాక్షన్, జాతీయవాదం వంటి అంశాలతో వచ్చిన ఈ చిత్రం.. ప్రభుత్వ అనుకూల ప్రచార సినిమా అంటూ ఒక వర్గం ప్రేక్షకుల నుంచి విమర్శలు కూడా వస్తున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com